క్లుప్తంగా

బాలికల హక్కులను కాపాడాలి



సదస్సులో మాట్లాడుతున్న జీఎస్ఆర్ మూర్తి

జంగారెడ్డిగూడెం: ప్రతి ఒక్కరూ బాలికల హక్కులను కాపాడేందుకు, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు, విద్య, ఆరోగ్య రంగాల్లో పురోగతికి దోహదపడేందుకు సహకరించాలని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీఎస్ఆర్ మూర్తి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ బీసీ బాలికల కాలేజ్ హాస్టల్‌లో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. న్యాయవాదులు అచ్యుత శ్రీనివాసరావు, జువ్వల బాపూజీరావు, ఎం గంగరాజు, నరేంద్ర, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శిరీష, విద్యార్థినులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



చింతలపూడిలో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై సతీష్ కుమార్

చింతలపూడి : ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీష్ కుమార్ వాహనదారులను హెచ్చరించారు. శనివారం ఆయన తన సిబ్బందితో కలిసి పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించారు. మత్తు పానీయాలు, మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులదే బాధ్యతని అన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, సీబుక్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు.

22న ఐటీడీఏ వద్ద ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ మునీర్

వేలేరుపాడు: గిరిజనులు అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ సీనియర్ నాయకులు ఎండీ మునీర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ స్థానిక కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం బంధం రమాదేవి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న ఐటీడీఏ కేఆర్‌పురం వద్ద ధర్నా చేయనున్ను చెప్పారు. పార్టీ మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, నాయకులు పిట్టా వీరయ్య, మడివి కామయ్య, యర్రా మధు పాల్గొన్నారు

ప్రయాణికుల కళ్లలోకి దుమ్ము



కన్నాపురం మెయిన్ రోడ్డుపై ఎగిసిన దుమ్ము

కొయ్యలగూడెం: కన్నాపురం – కొయ్యలగూడెం రోడ్డుపై ఎగిసిపడుతున్న దుమ్ము కళ్లలో పడి వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రోడ్డు మార్జిన్‌పై ఉన్న మట్టిని తొలగిస్తున్నారు. ఈ సమయంలో మట్టితో సహా దుమ్ము ఎగిసిపడడంతో ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నమన్నారు. ఎగిసిపడుతున్న దుమ్ముతో ఎదురు వస్తున్న వాహనాలు కనబడడం లేదని, అదేవిధంగా దుకాణాల్లోకి దుమ్ము వస్తోందని, శ్వాసకోస బాధలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో వాటరింగ్ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రైవేటీకరణకు నిరసనగా 14న ధర్నా

ఏలూరు (టూటౌన్): స్థానిక 11, 30వ డివిజన్లలో పారిశుధ్య పనుల ప్రైవేటీకరణకు నిరసనగా ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్టు ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం తీర్మానించింది. పాండురంగ థియేటర్ వద్ద గల కార్మిక సంఘాల కార్యాలయంలో ఫెడరేషన్ ఏలూరు నగర కమిటీ సమావేశం యూనియన్ అధ్యక్షులు లావేటి కృష్ణారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు.

ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- వైఎస్సార్ సీపీ నేతలు బాలరాజు, గురునాథరావు
- కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేసిన అనంతరం మాట్లాడుతున్న తెల్లం బాలరాజు



జంగారెడ్డిగూడెం : కార్యక్రమంలో మాట్లాడుతున్న గురునాథరావు

బుట్టాయగూడెం: మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా సీఎం చంద్రబాబు కనీసం పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం బాలరాజు, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు అన్నారు. బుట్టాయగూడెంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్‌ను వారు విడుదల చేసి మాట్లాడారు. ప్రజల సొమ్మును, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీల్లో 10 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేటు పరం చేయనున్నట్టు చెప్పారు. ఇదే జరిగితే పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం కావడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో అసమర్థత, అబద్ధాల పాలకులు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుని తీరతామని అన్నారు. కోటి సంతకాల ఉద్యమంలో కూటమి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేస్తామని హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం అవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటి నిర్మాణాలను పూర్తి చేసి గిరిజనులకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బగ్గి దినేష్, సర్పంచ్‌లు బన్నే బుచ్చిరాజు, కుంజా దుర్గమ్మ, పి.విజయలక్ష్మి, మాల్చి వెంకన్నబాబు, ఎంపీటీసీ గాలి దుర్గారావు, పార్టీ శ్రేణులంతా పాల్గొన్నారు.

పేదలకు దూరంకానున్న వైద్యం

జంగారెడ్డిగూడెం: వైద్యాన్ని పేదలకు అందని ద్రాక్ష చేసేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథరావు అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెంలో కోటి సంతకాల సేకరణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెట్టి మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్ పిలుపు మేరకు కోటి సంతకాల కార్యక్రమం చేపట్టామన్నారు. పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు అస్వస్థ కారణంగా అందుబాటులో లేరని, ఐనప్పటికీ రచ్చబండ ద్వారా చింతలపూడి నియోజకవర్గ పరిధిలో 60 వేల సంతకాలు సేకరించనున్నామని తెలిపారు. అక్టోబర్ 28న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో భారీ ర్యాలీ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని కూటమి ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

13న చింతలపూడిలో ధర్నా

కూటమి పాలనలో బెల్టు షాపులు భారీగా పెరిగిపోయాయని, దీంతో మహిళలు, పేద కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నాయని గురునాథరావు అన్నారు. కల్తీ మద్యం కారణంగా మరణాలు కూడా సంభవిస్తున్నాయని చెప్పారు. దీనిని నిరసిస్తూ చింతలపూడి ఎక్సైజ్ కార్యాలయం వద ఈనెల 13న భారీ ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు జగ్గవరపు జానకిరెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, బత్తిన లక్ష్మి, ఓరుగంటి నాగేంద్ర కుమార్, కర్పూరం గుప్త, బీవీఆర్ చౌదరి, కొప్పులు నాగు, అన్నపునేని శాంతారావు, తల్లాబత్తుల శ్రీనివాస్, జ్ఞానారెడ్డి, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, చండీప్రియ, కాంతారావు, ఏలియా, గురుబ్రహ్మం, సీదరాల ప్రసాదు, రావి కొండయ్య, ముప్పిడి శ్రీనివాసరావు, మల్నీడి బాబి, కొనకళ్ల ప్రసాదు, ముప్పిడి వీరాంజనేయులు, పీపీన్ చంద్రరావు, నేకూరు కిషోర్, ఐజి, ఉగ్గం ప్రసాద్, లోకారపు వెంకటేశ్వరరావు, కొదమ జ్యోతి, నరెడ్ల బుజ్జి బాబు, మహమ్మద్ షరీఫ్, గంజి వినోద్, గోలి వెంకటరత్నం, కొయ్య లీలాందర్ రెడ్డి, సిర రాజేష్, కోట వెంకటేశ్వరరావు, గెల్లా వెంకటరమణ, ఇళ్ల శ్రీనివాస్ రెడ్డి, జంగా కమలాకర్ రెడ్డి, కటారి నారాయణ, పత్తి వీరస్వామి, షేక్ మస్తాన్ వలి, మధ్యాహ్నం సూర్యచంద్రం, రామకృష్ణ, లాల్, బత్తిన చిన్న, చిప్పాద వెంకన్న, వీరవల్లి సోమేశ్వరరావు, చిత్తపురి శేఖర్, ఉప్పలమెట్ట మురళి, జీడిగంటి రామారావు, నాగేంద్ర కుమార్, అబ్బాస్ అడబాల రాంబాబు, రాజు, గోకుల పారిజాతగిరి రాజు, పాపోలు రవి తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

ద్వారకాతిరుమల: మండలంలోని గుణ్ణంపల్లిలో ఓ కూటమి నాయకుడి పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్సై టి.సుధీర్ సిబ్బందితో కలిసి శనివారం సాయంత్రం దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1900 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

జేపీ సెంటర్‌లో మెగా మెడికల్ క్యాంపు

జంగారెడ్డిగూడెం: లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ (జేపీ) 125వ జయంతి సందర్భంగా స్థానిక జయప్రకాష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పాదిలి శర్మ ఆధ్వర్యంలో షటిల్ పోటీలు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. జేపీ విగ్రహానికి ఎస్సై షేక్ జబీర్ పూలమాలవేసి నివాళులర్పించా రు. జేపీ సెంటర్లో ఏర్పాటుచేసి మెగా మెడికల్ క్యాంపును ఎస్సై ప్రారంభించారు. డాక్టర్ అత్తిలి పోసేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్లు 220 మందికి వైద్య నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇటీవల నిర్వహించిన షటిల్ పోటీల్లో విజేతలకు అచ్చర్ల రమణ కుమారుడు కిషోర్ ప్రకాష్ బహుమతి ప్రదానం చేశారు. యూత్ సీనియర్ సభ్యులు మల్లవరపు సత్యనారాయణ, షేక్ ముస్తఫా, తూటికుంట రాము, కొండేటి నాగు తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుకు అభినందనలు



దుద్దుకూరులో బాలరాజును అభినందిస్తున్న సర్పంచ్‌లు



కొయ్యలగూడెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజును బుట్టాయగూడెం మండల సర్పంచుల బృందం శనివారం అభినందించారు. దుద్దుకూరులో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు బన్నే బుచ్చిరాజు ఆధ్వర్యంలో సర్పంచులు బాలరాజును శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ ఉన్న బాలరాజును నియమించడం పట్ల పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు తెల్లం రాముడు, ఉయికే బొజ్జి, మాల్చి వెంకన్నబాబు, నాయకులు పూనెం కృష్ణ, కె.రాజేష్, కుర్ల పోసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో జోష్

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ సమన్వయకర్తగా తెల్లం బాలరాజు నియామకం పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిందని మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు పేర్కొన్నారు. శనివారం యూత్ నేత నూకల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ బాలరాజు అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలరాజు నియామకంతో పార్టీ మరింత పటిష్ఠం కాగలదని అన్నారు. తెల్లం బాలరాజుపై విమర్శలు సంధించే చిర్రి బాలరాజు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో సీటు సాధించుకుంటానని చెప్పే దమ్ము ఉందా అని నూకల రాము ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మెయిన్ సెంటర్లో రిక్షా పుల్లర్స్, హమాలీ జట్టు సభ్యులకు స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, మండల బీసీ సెల్ కన్వీనర్ మారిశెట్టి శ్రీను, సర్పంచ్ పసుపులేటి రాంబాబు, చిక్కాల దుర్గాప్రసాద్, గిద్దె సూర్యచంద్రం, ఏలేటి భాస్కర్, ఏలేటి చంద్రం, గంటా రమేష్, కంభంపాటి బుజ్జిబాబు, జాన్ డేవిడ్ కింగ్, తాడిగడప రామకృష్ణ, ఎస్‌కే నాగూర్, గంటా రాంబాబు, చిడిపి రవి, ఊసల రాజేష్, పులపాకుల బన్నీ, తమ్మిర్చి పవన్, టి సూర్యచంద్రం, కోడేల్లి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధుల నివారణ



కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టి.నరసాపురం: అవగాహనతోనే కీటక జనిత వ్యాధుల నివారణ సాధ్యమని చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్ఏ ప్రసాద్ అన్నారు. తిరుమలదేవిపేట గ్రామంలో డెంగీ, మలేరియా నివారణపై శనివారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాసిత ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, జ్వరం వస్తే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సాధారణ మందులపై పూర్తిగానూ, దీర్ఘకాలిక వ్యాధులపై 12 శాతం నుంచి 5 శాతం జీఎస్టీ తగ్గిందని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్ ఎస్ కోవ్వాడమ్మ, సబ్ యూనిట్ హెల్త్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ ప్రియాంక, వీహెచ్ఎస్ భవాని, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పారిజాత గిరి ప్రదక్షిణ

జంగారెడ్డిగూడెం: స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారు ప్రీతికరమైన రోజు శనివారం ప్రత్యేక పూల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ, కంకణ దారణ, తిరునామంతో కాలినడకన, అయ్యప్ప స్వాములు, విద్యార్థులు శ్రీస్వామివారి కొండ పైకి వెళ్లి దర్శించుకున్నారు. మొక్కుబడులు సమర్పించుకున్నారు. భక్తులకు జంగారెడ్డిగూడెంకు చెందిన మోతుకూరి మారుతి వెంకట సత్య ఆంజనేయ గుప్తా, పద్మావతి, ఆర్ వెంకట కృష్ణారావు సహకారంతో అన్నప్రసాద వితరణ చేశారని ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగల శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆలయ పూజా టిక్కెట్ల ద్వారా రూ.25,485, ప్రసాదాల ద్వారా రూ.48,315, విరాళాల ద్వారా రూ.46,052ల ఆదాయం వచ్చిందని చెప్పారు.

● జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో అభిషేక సేవ నిర్వహించారు. ఆలయ ముఖ మండపంపై ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి అర్చకులు పంచామృతాలతో అభిషేకం చేశారు.

22 నుంచి కార్తీక మాసోత్సవాలు

గుర్వాయిగూడెం మద్ది క్షేత్రంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20 వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్టు ఈఓ ఆర్‌వీ చందన శనివారం తెలిపారు. ఈ మేరకు కరపత్రాన్ని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ విడుదల చేశరని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

15న సీతారామచంద్ర కల్యాణం

జంగారెడ్డిగూడెం హైస్కూల్ వద్ద ఉన్న వినాయకస్వామి ఆలయంలో ఈ నెల 15న అన్నప్రసాద వితరణ కమిటీ చే సీతారామచంద్ర కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి కల్యాణం వీక్షించి, అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కమిటీ కోరింది.



పారిజాతగిరి వేంకటేశ్వరస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

బస్సు సర్వీసులు నడపకపోతే ఆందోళన

కుక్కునూరు: కుక్కునూరు మండలం నుంచి భద్రాచలం వరకు అల్ట్రాడీలక్స్ బస్సుల స్థానంలో గతంలో మాదిరిగా ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు సర్వీసులను నడపకపోతే ఆందోళన చేస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు. శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి డిపో మేనేజర్‌తో వారు ఫోన్‌లో మాట్లాడారు. అల్ట్రా డీలక్సు బస్సుల్లో మహిళలు చార్జీలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. సమస్యపై డీఎం సానుకూలంగా స్పందించకపోవడంపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

స్వాములకు భిక్ష

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు శనివారం 10వ రోజు మహాగణపతి పీఠం స్వాములు ఏడుకొండల గురుస్వామి శిష్యబృందం భిక్ష ఏర్పాటుచేశారని ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి కూన పార్వతి గుంట్ల వెంకటేశ్వరరావు, కోర్నే పరకృష్ణారావు, తమ్మన వెంకటేశ్వరరావు, నెక్కలపూడి సూర్యచంద్రరావు బాకీ శ్రీనివాస్ రెడ్డి, రొక్కం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా సభలను విజయవంతం చేయండి

చింతలపూడి : అక్టోబర్ 13 నుంచి మూడు రోజులు పాటు అనంతపురంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 13వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శ్యామల రాణి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐద్వా జెండాను ఆవిష్కరించారు. అనంతరం చింతలపూడి పట్టణ ఐద్వా సమావేశం నిర్వహించారు. నాయకురాలు ఎం వరలక్ష్మీ దేవి, పట్టణ నాయకురాలు కురిసెట్టి అనురాధ, పి.గోపలక్ష్మి, ఆర్ సుజాత, లక్ష్మి, విజయ, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

మిగులు భూములు పేదలకు పంచాలి

జంగారెడ్డిగూడెం: మండలంలోని ల్యాండ్ సీలింగ్ భూములు, ఎర్రకాలువ ప్రాజెక్టు ముప్పు లేని మిగులు భూములు, ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయాలని తీర్మానించామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కార్యదర్శి అందుగుల ప్రభాకరరావు తెలిపారు. ఆ సంఘం మండల మహాసభలు పట్టెన్నపాలెంలో శనివారం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం జీవరత్నం పాల్గొని వ్యవసాయ కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా 17 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా యాగంటి సీత, కార్యదర్శిగా అందుగుల ప్రభాకర్‌రావు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు జోడే సూర్యచంద్రరావు, ఎం బాలరాజు, జి.మరియమ్మ, ఎస్ నాగరాజు, ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

అంతర పంటలపై ఆసక్తి

పాడి-పంట

చింతలపూడి: నియోజకవర్గంలో రైతులు అంతర పంటలపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. ఏటా అతి వృష్టి లేదా అనావృష్టితో ఒక పంటకు నష్టం వాటిల్లినా మరో పంట ఆదుకుంటుందన్న ఆశతో ఖర్చుకు వెనుకాడకుండా అంతర పంటలను సాగు చేస్తూ నిరంతర లాభాలను సాధిస్తున్నారు. అంతేకాక పెరుగుతున్న ఎరువులు, పురుగు మందులు, సాగు పెట్టుబడులతో గిట్టుబాటు ధర లభించక మరింత ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు వాణిజ్య పంటలతో పాటు అంతర పంటలపై మొగ్గ చూపుతున్నారు. మెట్ట ప్రాంతంలో సుమారు 10 వేల ఎకరాలకు పైగానే రైతులు అంతర పంటలు సాగు చేస్తున్నట్లు అంచనా. అంతర పంటల్లో భాగంగా కొబ్బరిలో కోకో, అరటి, వక్క, ఆయిల్‌పాం తోటల్లో వేరుశనగ, మొక్కజొన్న, మామిడిలో మొక్కజొన్న సాగు, ఏకకాలంలో రెండు, మూడు రకాల కూరగాయల సాగు చేస్తున్నారు. అంతర పంటల సాగు వల్ల వాణిజ్య పంటల సాగులో పెట్టుబడులను అంతర పంటల ద్వారా రైతులు సమకూర్చుకుంటున్నారు. దీనివల్ల కూలీల కొరతను అధిగమించడమే కాకుండ ఎరువులు, పురుగు వుందులు వాడినప్పుడు ఖర్చు తగ్గుముఖం పట్టినట్టు రైతులు చెబుతున్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలను పండించే వీలు కలుగుతుందని చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడ అంతర పంటల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రైతులకు ప్రత్యేక రాయితీలు, రుణాలు అందించి అంతర పంటల సాగు పెరగడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆయిల్‌పామ్‌లో మొక్కజొన్న పంట



అరటిలో పండిస్తున్న వేరుశనగ



కొబ్బరిలో అరటి పంట

రాయితీలు ఇవ్వాలి



అంతర పంటల సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇవ్వాలి. వాణిజ్య పంటల్లో అంతర పంటలు వేసుకోవడానికి విత్తనాలు ఉచితంగా సరఫరా చేసి రైతులను ప్రోత్సహించాలి. అంతర పంటలు పండించడం వల్ల సాగు ఖర్చులు తగ్గాయి.

– కె.రామారావు, రైతు, సీతానగరం

పెట్టుబడులు పెరిగాయి



ప్రస్తుతం వ్యవసాయంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. కూలీలు గ్రామాల్లో దొరకడం లేదు. దీంతో ఒకేసారి రెండు రకాల పంటలు పండించకపోతే గిట్టడం లేదు. అంతర పంటల వల్ల ఖర్చులు తగ్గి ఆదాయం కూడ వస్తోంది.

– తాండ్ర రామకృష్ణారావు, సర్పంచ్, చింతంపల్లి

వెన్నెముక లేని మోదీ సర్కారును నిలదీయండి

ఏలూరు (టూటౌన్): వెన్నెముక లేని మోదీ సర్కార్ను నిలదీయాలని, అమెరికా ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం యువతకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో డీఎన్‌వీడీ ప్రసాద్ అధ్యక్షత ట్రంప్ సుంకాలు – దేశంలో ప్రభావం అనే అంశంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడారు. నాయకులు కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, పి.రవికుమార్, కె.లెనిన్, పి.ఆదిశేషు పాల్గొన్నారు.